ఈనాడు
అమరావతి
కృష్ణా
మంగళవారం సెప్టెంబరు 6, 2022
పెనమలూరు
• పెనమలూరు • గన్నవరం

# గురువుకు వందనం

పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లో ఉపాధ్యాయ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులను సత్కరించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు గురువు గొప్పతనాన్ని వివరిస్తూ వారి సేవలను ప్రశంసించారు. – న్యూస్‌టుడే బృందం




గన్నవరం: రాజశేఖరరావును సన్మానిస్తున్న ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ రామబ్రహ్మం, అధ్యాపకులు

ఆంధ్రజ్యోతి
5
కృష్ణా జిల్లా వార్తలు
మంగళవారం 6 సెప్టెంబరు 2022

ABN ఆంధ్రజ్యోతి

# ఉషారామా డైరెక్టర్‌కు జాతీయ అవార్డు

**ఉంగుటూరు :** డాక్టరేట్ పొందే క్రమంలో చేసే రీసెర్చ్ (పరిశోధనా రంగం)లో విద్యార్థులను ప్రోత్సహించటంలో విశేష కృషిచేసిన తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ రాజశేఖరరావుకి జాతీయ అవార్డు లభించింది. విశాఖలోని ఆంధ్రా వర్శిటీలో ఆదివారం నిర్వహించిన భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డుల (బీఈఈఏ) ప్రదానోత్సవంలో 2021-22విద్యాసంవత్సరానికి ఉత్తమ జ్యేష్ఠ ఆచార్య పురస్కారాన్ని ఏఐసీటీఈ చీఫ్ కో-ఆర్డినేటర్ బుద్దా చంద్రశేఖర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, ఆంధ్రా వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. కాగా సోమవారం ఉషారామాలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో రాజశేఖరరావుని కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం, ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపక బృందం ఘనంగా సత్కరించి, అభినందించారు.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

మంగళవారం । 6 । సెప్టెంబర్ । 2022




# జాతీయ అవార్డు గ్రహీత రాజశేఖర్‌కు సత్కారం

**ఉంగుటూరు:** విద్యార్థుల పరిశోధన రంగంలో విశేషంగా కృషి చేసిన ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ కె.రాజశేఖర్‌కు జాతీయ అవార్డు లభించింది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం, ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపక బృందం సోమవారం ఆయనను సన్మానించారు. విశాఖపట్టణంలోని ఆంధ్రాయూనివర్సిటీలో 2021-22 విద్యాసంవత్సరానికి సంబంధించి భారత్ ఎడ్యుకేషన్ ఎక్స్‌లెన్స్ అవార్డులు ఉత్తమ అధ్యాపకులకు ఆదివారం అందజేశారు. ఉత్తమ పరిశోధన రంగంను ప్రోత్సాహించినందుకుగాను జేష్ఠ్య ఆచార్య పురస్కారాన్ని ఏఐసీటీఈ చీఫ్ కోర్డినేటర్ బుద్దా చంద్రశేఖర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, ఏయూ వీసీ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా రాజశేఖర్ అందుకున్నారు. రాజశేఖర్ నేతృత్వంలో 30 మందికి పీహెచ్‌డీ ప్రధానోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ జాతీయ సంస్థ అయిన బీఈఈఏ, రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థలు తన ప్రతిభను గుర్తించడం గర్వంగా ఉందన్నారు.




రాజశేఖర్‌ను సత్కరిస్తున్న అధ్యాపక బృందం